# దాహం

రచయిత్రి :
శ్రీమతి బాలత్రిపుర సుందరి.

సాయం సమయం మసక ఎండలోని చంద్రుడు తన ప్రభావం ఎప్పుడు 'చూపుదామా' అని ఆశగా తొంగి తొంగి ఎదురుచూస్తున్నాడు. చల్లగా వీచెగాలికి తాళం వేస్తున్నట్లుగా ఆకులు కదలాడుతున్నాయి. వీధి దీపాలు తోరణాల్లా గాలికి మెరిసిపోతూ, తెగ మురిసి పోతున్నాయి. ఆదివారం కావడంవల్ల నేమో తెలీదు రకరకాల మనుష్యులతో 'రామక్రిష్ణామిషిన్' తెగ మెరిసి పడుతుంది. పిల్లకాయల గుంపులు, చల్లగాలిని పీల్చడానికి వచ్చిన యువకులు కొందరయితే, 'ఆడవాళ్ళ'ని చూడడానికే అన్నట్లుగా కొన్ని అబ్బాయిల మొహాలు, నవదంపతులతో, ముదుసలలతో, అల్లరి అమ్మాయిల కేకలతో ఒక టేమిటి అన్నిరకాల మనుష్యులతో పెద్ద ధనవంతుల పెళ్ళివారిల్లులా, విశాఖపట్నం అంతా అక్కడేవున్నట్టుగా కలకల్లాడుతూంది.

దూరంగా నలుగురు అమ్మాయిల మధ్య ఇద్దరు చిన్న పిల్లలు తెల్లగా, బొద్దుగా వాళ్ళమధ్య ఎటునడవాలో తికమకగా, మెల్లిగా పిల్ల అడుగులు వేస్తూ వస్తున్నారు. ఆ గుంపుని చూసి కొన్ని గొంతుకలు (అబ్బాయిలు) గుసగుసలాడేరు.

"ఏమే సరళా! వీళ్ళకేం పనిలేదనుకుంటా! ఎప్పుడూ రోడ్ల మీదేడుస్తారు." అంది రాధిక కోపంగా వాళ్ళ వైపుచూస్తూ. అయ్యో పిచ్చీ? పనిలేక కాదే! ఇల్లు చిన్నదేమో పాపం.

హాయిగా, ఫ్రీగా కూచోవచ్చు, అలా మనలాంటి వాళ్ళ నొకసారి చూడొచ్చు అంది సహజమైన హాస్య ధోరణిలో సరళ. దాంతో నలుగురూ నవ్వుకున్నారు.

వాళ్ళ నవ్వులు చూడగానే వాళ్ళకి చిన్నతనమనిపించిందేమో మొహాలు ఎర్రగా చేసుకుని, మరిటువైపు చూడలేదు.

'పాపం' అంది సరళ వచ్చేనవ్వును అదిమిపెట్టూ.

'పిన్నీ' కాళ్ళు నొప్పిడుతున్నాయి. అన్నారు పిల్లలు రమణీ, అరుణలు.

'ఉండ్రా కూచుందాం' అడేమో రాధీ, మా 'రామక్రిష్ణామిషిన్' ఇంత బావుంటుంది, అంతబావుంటుంది అని రాసేవ్' ఎక్కడా 'ఫ్రీ'గా కూచుందామంటే స్థలమే కనపడ్డేదు, అని మోహం చిట్లించింది సరళ.

అప్పటికే వాచీ చూస్తున్న సుధ, "సరూ! ముందు మనం వెళ్ళవలసిన పని తెముల్చుకొని కూచుందాం అప్పుడే చీకటయి పోతుంది!" అంది.

అబ్బ! "నీ కెప్పుడూ ఇల్లుగొడవే దీన్నెందుకు తీసుకొచ్చాం బాబూ" అంటూ విసుక్కుంది రాధిక.

"అవునూ! రాధీ ఏదో పాండురంగ దేవాలయం ఏదో చరిత్ర అంటూ చెప్పేవు ఎక్కడా గుడిలాంటిదే కనబడదేం" అంటూ మాట కలిపింది శారద.

"అమ్మోయ్! అమ్మమ్మ గొంతువిప్పింది! ఇంకేం సముద్రం నోరు మూసుకో వచ్చు" అంది సరళ ఆట పట్టిస్తూ.

అమ్మతల్లీ! నీవుండగా నోరువిప్పడం కూడానా అంది శారద.

బాబూ! మొదలెట్టేరు. తల్లీ సరళా నువ్విలా నా ప్రక్కకిరా! బాబ్బాబు 'ఐస్‌క్రీం' కొని పెడతా కదూ! ఇంక మీరు వాదనలోకి దిగితే మీతో నేను పడలేను, వీళ్ళు చాలదూ నాకు, అంది పిల్లకాయల వైపు చూస్తూ రాధిక.

పిన్నీ! వేరుశనగ పప్పులు 'అంటూ పిల్లలు' గంటల బండీ అంటూ కేకలు వేయడం ప్రారంభించేరు.

రాధీ! మనవాళ్ళు నోళ్ళువిప్పేరు. ఇంకేం పర్సు ఖాళీ ఇంకా నేను వూరుపోవాలి. వున్నడబ్బు కాస్తా వూడిపోతే ఛస్తాను. అవునూ! గంటల బండీ ఏమిటి అంటూ పర్సును గుండెల దగ్గరగా తీసుకుంటూ నవ్వుతూ అంది సరళ.

అదేనే ఏదో చక్రంలాంటి దాన్నిండా గజ్జెలాంటివి కూర్చి, చక్కటి శబ్దం చేస్తారులే దానివల్ల మావాళ్ళు 'గంటల బండీ' అని పేరు పెట్టేరు అయినా, తల్లీ! నీ పర్సుకు భయం లేదు అంది రాధిక.

పిల్లలిద్దరికే మేతవేసేసి పాండురంగ దేవాలయం వైపు సాగేరు.

కొంతదూరం నడిచే సరికి 'మనవాళ్ళేరి' అని వెతుక్కుంది సొంతదారు సరళ.

చచ్చేం. వీళ్ళెక్కడికి పోయేరు వెతొక్కోవాలి కాబోలు అంటూ వెనక్కి తిరిగింది సుధ.

అప్పటికే శారద వెనక్కి పరిగెత్తి 5 గజాల దూరంలో చతికిలబడి 'పిచ్చిక గూళ్ళు' కడుతున్న వాళ్ళిద్దరినీ రెండుచేతులా లాక్కొచ్చింది శారద.

వెధవల్లారా! ఎక్కడికిపోయేరు. నేరక తీసుకొచ్చేను నయం మాటల్లోపడి మర్చిపోయేం ఇప్పటికేనా చూసేము విసుక్కుంది రాధిక.

అక్కళ్ మీలు కూచుంటారని మేము కూతున్నాం ముద్దుగా తమ తప్పేం లేనట్లు చెప్పింది చిన్నది అరుణ.

'గొప్ప పనిచేసావే' చిట్టి తల్లీ అంటూ వాళ్ళ చేతిలోని వేరుశనగ పప్పులు నోట్లో వేసుకుంది సరళ.

రాధా ఇంకెంత దూరం! అలాముక్కుకి సూటుగా తీసుపోతున్నావ్ మాకేం తెలీదు. సమంగా తెలుసా అంటూ అడిగింది శారద.

తెలుసులేవే! అంది రాధిక.

ఎందుకే అంతవిసుగు. ఏంటబ్బో అంత ఆలోచన బాబ్బాబూ చెప్పవు? నాకు తెలుసులే ఏదైనా కథకి ప్లాటు వేస్తున్నావా అంది సరళ.

వూ! నీమీదే అంది వుడికిపోతూ రాధిక.


అబ్బో! నామీదే చెప్పవు! మాంఛిదానివే కాదూ! సుధీ! రాధి ఎంత బాగా రాస్తుందో తెలుసా! మన సులోచనా రాసింది ఏం పనికొస్తుంది అబ్బో జోకు రాసింది. కాని పాపం ఏవి వెలుగుకి నోచుకోలేదు, అని ఎగతాళి పట్టించింది సరళ.

నన్నేం 'కాకా' పట్టక్కర్లేదే నేనేం చెప్పను అబ్బ కొంచెంసేపు మాట్లాడకుండా-వుంటావే మన సుధ చూడు అంది రాధిక.

ఛోవే! అమ్మమ్మ పోలిక నాకెందుకూ! నేనెవరనుకున్నావే! ఛోసీ 'వాణిశ్రీ' అంటే ఒప్పుకుంటా అంది.

ఎవరూ! మెల్లకన్ను, చిన్నికళ్ళు, దిబ్బరొడు వాణిశ్రీయే! రాధీ! నిజంగా దీని 'ఫేవరెట్టా' నేనిది భరించలేను మిత్రమా సుధా! అని నాటకఫక్కీలో ఉడికించింది శారద.

ఛోవే! అందుకే కాబోలు ఇద్దరమ్మాయిలు మూడుసార్లు చూసేవు! అదీజిడ్డు మొఖమూనూ అంది ఉడికిపోతూ సరళ.



అల్లురామలింగయ్య సమర్పించు "మావూళ్ళో మహాశివుడు"లో అల్లురామలింగయ్య సత్యనారాయణ.

ఒసే! నీకంత ఇష్టమైతే మటుకు నన్నుతిడితే వూరుకోను ఆ! కావలిస్తే 'మా యింటి కోడలు' పది సార్లు చూడు. వెధవ చెత్తసినిమా అని కసురుకుంది శారద. పాపం! అందుకే కాబోలు చూశేవు! అంది సరళ.

బాబోయ్! చచ్చాంపో వీళ్ళుమళ్ళీ వాదంలోకి దిగేరూ సుధా! పద! మనం పోదాం వీళ్ళు కూచొని దెబ్బలాడుకొంటారు అంది రాధిక.

అయ్యో! నన్ను తీసుకపోవే! అసలేవూరుకి కొత్తదాన్ని. ఏదో నాలుగూచూసి బస్సెక్కేస్తాను "నీ మీదొట్టు మరి మాట్లాడనుగా" అదయితే ఎలాగైనా పోతుంది అంటూ గెడ్డం పట్టుకొంది సరళ.

శారద మూతి ముడుచుకొని అనుసరించింది.

అయితే పద! అదుగో ఆకుపచ్చ స్థంభాల మధ్య పెద్ద నిలువెత్తు విగ్రహాలు కనబళ్ళే అవే విగ్రహాలు అంటూ వేలితో చూపించింది రాధిక.

పిన్నీ! పేన్సు బొమ్మల దగ్గరకా భలే, భలే అంటూ గెంతేరు పిల్లలు.

అదేమిటేయ్! పేన్సు బొమ్మలంటున్నారు అని అందరూ ముక్తకంఠంతో అడిగేరు.

అదేలేవే: ఆబొమ్మలు నడుంమీద చేతులు పెట్టుకొని మనల్ని ఆహ్వానిస్తున్నట్టు వుంటాయి. మువాళ్ళువాటికి ఆపేరు పెట్టేరులే అంది రాధిక.

ఇంకేం జాదనలు 'పోట్లాటలు లేక పెద్ద వానవచ్చి వెలిసనట్లుగా మౌనంగా' కోవెలని సమీపించేరు.

రకరకాల సుగంధ, పూదొత్తుల వాసనలతో, గంభీరంగా నిలబడి ఆహ్వానిస్తున్నట్టుగా వున్న విగ్రహాలు, శ్రావ్యంగా సన్నగా, హాయిగా గాలిలో తేలివస్తున్న 'భజనలు' వినగానే అందరి మనస్సులు భక్తిభావంతో నిండిపోయేయి.

మాటాడకుండా జోళ్ళు విడిచి చేతులు జోడించి

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

పవర్‌స్కూల్    పవర్‌స్బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు: మాచ్ లెస్  పైలెట్  పవర్ ఇంటర్‌లాక్
బాలాజీ ఫేన్సీ జెట్టీలు, మరియు కలర్ శర్టులు.




ఇవిగో:...
మీకు హాయినిచ్చే
బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :—

Phone: 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

లోపలికి ప్రవేశించేరు, 'కోవెల' బయటనే నిలబడి పోయిన సరళ వాళ్ళని, 'లోపలికి పోయి ప్రదక్షిణం చెయొచ్చు పదండర్రా' అంది రాధిక.

అందరూ లోపలికి నడిచి ప్రదిక్షిణం చేసి, దక్షిణ పడేసి, పువ్వులు, తీర్థం పుచ్చుకొని ఈవలకి వచ్చి కూచున్నారు.

ఈమధ్యే కడుతున్నారేమొ పల్చ పల్చగా జనం వున్నారు. అప్పుడే ఒకగోనెపట్టా పరుచుకొని కొబ్బరి కాయలు, అరటిపళ్ళు అమ్ముతున్నారు.

నలుగురూ మెల్లిగా అడుగు వేస్తూ అంతగా జనంలేని చోట కూచుందా మనుకొనేసరికి, ఏవో రెండు మొహాలు ఇటురావడం చూసి ఇక్కడొద్దే, బస్‌స్టాఫ్‌కి దగ్గరా కూచుంటే బస్ వచ్చిన వెంటనే పోవచ్చు అంది సుధ.

సరే! పదండి అంటూ ముందుకి నడిచేరు.

పిన్నీ పప్పులు! గంటలబండీ అంటూ గొడవచేయడం ప్రాంభించేరు.

మీరు నడుస్తూ వుండండి నేను కొనుక్కొస్తాను అంటూ బండి దగ్గరికి నడిచింది రాధిక.

ముంత క్రింద పట్టు, మిరపకాయబజ్జీ వాడి దగ్గరున్నవన్నీ కాస్త, కాస్త తీసికొని, అందరికీ ఇచ్చింది. ఎగిరెగిరి పడుతున్న కెరటాలవైపు రోటివైపు స్వేచ్ఛగా ఎగిరే పిట్టలవైపు చూస్తూ కొంచెంసేపు మౌనంగా వుండి పోయేరు.

ఇంతలో సరూ! అటు చూడు అంటూ నవ్వుతూ ఒక వైపుకి చూసింది సుధ.

ఏమిటి చెప్మా అంటూ అందరూ అటు తిరిగేరు.

అక్కడ పండు ముత్తయిదువులు అయిన బామ్మగారు తాతగారు మఠం వేసుకుని, కళ్ళుమూసుకూని జ్ఞాన ముద్రలో వున్నట్లు కూచున్నారు.

చూడవే! ఎంత ఏకాగ్రతగా కూచున్నారో అలా ఒక్క నిమిషం కూచోగలము! అబ్బే! మనకి పుణ్యం, పురుషార్థం దక్కిపోతాయే కదూ! ఎంత ఏకాగ్రతగా కూచున్నారో, కోతిగాళ్ళు వుండ నిచ్చేరుకారు. అను కుని నవ్వుకున్నారు.

పోదాం! 8 దాటుతున్నది అంటూ నలుగురూ మట్టి ధులుపుకొని లేచేరు.

ఆ మాట, ఈ మాటాడుకుంటూ, అటూ ఇటు చూస్తూ ఇహ పరిసరాలను మర్చిపోయి వర్తిస్తున్న కొన్ని జంటలను చూసి ఛలోక్తులు విసురుకుంటూ నడుస్తున్నారు. పిన్నీ! నోరు మండుతూంది, మంచినీళ్ళు కావాలి అన్నారు పిల్లలు.

వెధవల్లారా! మిరపకాయబజ్జీలు అని వేపుకు తిన్నారు, అయిందాపని అందిరాధిక.

అవునే రాధీ నేను పైకి అన్లేదు వాళ్ళన్నారు మాకుకూడా చాలాదాహంగా వుంది అన్నారు ముక్త కంఠంతో ముగ్గురూ.

ఓరే! నన్ను బ్రతికించేరు. ఈ ప్రదేంశం దాటితే మంచినీళ్ళుండవు పదండి అంటూ నాలుగు వైపులూ చూసింది.

దూరంగా హోటల్ దగ్గర పెద్దడ్రమ్‌లోంచి నీళ్ళు ముంచి ఇస్తున్న దృశ్యం చూసిన రాధిక "అదిగో! నీళ్ళున్నాయి ఇదెప్పుడు పెట్టేరా" అంటూ ఆ వైపు గబగబా అడుగులు వేసేరు.

తీరా వీళ్ళు చేరేసరికి డ్రమ్ములోంచి నీళ్ళు ఇకపడ మోయ్ అని గోల పెడుతున్నాయి. అప్పటికే గ్లాసు లోకి తెగవంచుతున్నాడు. పోనీ ఎక్కువగా దాహం వున్న వారైనా నోరు తడుపుకుంటారని నిలబడేసరికి అల్లంతదూరం నుంచి___

దాహం, వాటర్, మంచినీళ్ళు, దప్పితం అంటూ రకరకాల గొంతుకలతో ఒక అబ్బాయిల గుంపు వచ్చి పడేసరికి, ఇక తాగినట్టె! అని ఈసురోమని వాళ్ళని తిట్టుకుంటూ ముందుకు కదిలేరు. నిరుత్సాహంగా అంతా వచ్చి, మెల్లిగా కాళ్ళీడ్చుకుంటూ బస్‌స్టాఫ్ చేరేరు.

పది నిమిషాలయేసరికి దూరంనుంచి, "ఇదిగో! వస్తున్నాను" అంటు అభయహస్తాల్లా హెడ్‌లైట్లు కనిపించడంతో బస్. వస్తోంది అని నిల్చున్న దగ్గిర్నుంచి ముందుకి కదిలి జాగ్రత్తపడ్డారు.

కాని అక్కడ బస్‌కోసం వున్న జనాల్ని చూసిన రాధిక నోరుచప్పరించింది.

అనుకున్నట్టే ఎప్పుడు వచ్చిందో తెలీదు, అపుడే ఏం ప్రమాదమో అని రాకెట్‌లా దూసుకు పోయింది బస్సు. హార భగవంతుడా అని అరిచింది సరళ.

ఎల్లప్పుడూ...




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188

"ఎమరాల్డ్" బనియన్లనే ఉపయోగించండి.

మళ్ళీ నిరీక్షణలో పడ్డారు. దాహంవల్లో తెలీదు ఇంటికి చేరతామో, లేదోనన్న భయమో తెలీదు నలుగురు మాటా పలుకు లేక మౌనంగా నిలబడ్డారు.

ఇంతలో మళ్ళీ హెడ్ లైట్లు చూసి, పిన్నీ! బస్ అంటూ కేక వేసారు పిల్లలు.

మళ్ళీ యథా ప్రకారం దూసుకొని పోయింది కాని ముందుకి వెళ్ళి ఆపేడు. అంతవరకూ పరిగెట్టినా లాభం లేదు అప్పటికే చాలామంది 'సురో' మని బయల్దేరేరు. ఉసూర్రని మళ్ళీ నిలబడ్డారు విసుగుచెందని విక్రమార్కుల్లా.

ఓపికలో ఇంతవరకూ పూరుకున్న సుధా వాచీచూసి రాధా! నడిచి పోదాం కె. జి. యచ్. దగ్గిర 13 ఎక్కొద్దాం అంది. పోనీ వుండవే మరొక్కటి చూద్దాం! అయ్యో బాబోయ్ ఇంతదూరం నడవలేము 15 పైసల దూరం అంది రాధిక నవ్వొద్దామన్న తాపత్రయంతో.

తల్లీనాకు నాలిక పిడచకట్టుకు పోయింది నోట్లోంచి మాట రానట్టె అంది సరళ.

పోనీ హోటల్లో 'ఐస్' తిందామా అంది శారద.

ఈ హోటల్లోనే! నువ్వూ, నేను అమ్ముడైపోయి అంది రాధిక.

ఈసారి దూరంగా కనిపిస్తున్న లైట్లు చూసి ఎలాగైనా ఎక్కేస్తే బావున్నని ఎవరుమటుకువాళ్ళే ప్రార్థించేరు.

సరే! ముందుకి పోయి నిలబడితే అక్కడాపుతారు కదా అంది శారద.

ఏమె! ఇక్కడే ఆపితే అంది సుధ.

ఇక మారుమాట్లాడకుండా నిలబట్టారు.

నిల్చున్నారు కాని జనం చూసిన వాళ్ళకి అనుమానంగానే వుంది.

బస్ సమీపిస్తుండగా-

పిన్నీ! అద్దాల బస్సు అంటు అంతవరకూ నిశ్శబ్దంగా వున్న పిల్లలు గెంతులేసేరు.

ఏదో ఒకటి రాని ఎక్కించుకుంటే చాలంది సరళ. ఈ బస్ కూడా శరా మామూలేనన్నట్లు పోయింది.

ఇంక నిలబడానికి శక్తే లేక, నడిచుంటే ఈపాటికి పోయి వుందుమో, వెధవ బస్సులు ఎన్నున్నా రద్దీయే అని తిట్టుకుంటు మెల్లగా పరీక్షపోయిన విద్యార్థుల్లా అడుగులు వేసేరు.

రాధా! చాలా దాహంగావుందే పాపంపిల్లలు వీళ్ళ నోరు మూసేవు కాని చూడవే ఇక్కడెవరైనా తెల్సుంటే నీళ్ళడుగుదాం అంది సరళ.

నాకెవరూ తెలీదే! అంది శారద. అదిగో అటు చూడండి అంటు 5 గజాల దూరంలో మధ్యగా వున్న ఒక ఇల్లు చూపింది.

కొంచెం దూరంలో ఇటో ఇల్లూ అటో ఇల్లు మధ్యగా ఒంటిరిగా వున్న ఇల్లు వుంది. ఈ మూడిల్లకి కొంచెం దూరంల్లో ఏవో పాకలున్నాయి. అక్కడ కొంతమంది ఆడవాళ్ళు కాబోలు పాటలు పాడుతూదంచుతున్నారు.

(సశేషం)

★

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము, ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు —సంపాదకుడు.